ఆంధ్రజ్యోతి

తమిళనాడు ● శనివారం 24 నవంబరు 2018

# 28న 'శ్రీరామచంద్ర'చే సంతానసాఫల్య శిబిరం

చెన్నై, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): శ్రీరామచంద్ర విశ్వవిద్యాలయం పునరుత్పాదక ఔషధ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీన ఉచితం సంతానసాఫల్య పరీక్షల శిబిరం ఏర్పాటుచేస్తున్నారు. శివారు ప్రాంతం పోరూర్‌లోని శ్రీరామచంద్ర వైద్య కేంద్రంలో బుధవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శిబిరం జరుగుతుంది. పిల్లలు కలగడంలో ఇబ్బందిపడే దంపతులు ఈ శిబిరంలో పాల్గొనవచ్చునని, పాత మెడికల్ రికార్డులు ఉంటే తప్పకుండా తీసుకురావాలని శ్రీరామచంద్ర వర్సిటీ విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. మరిన్ని వివరాలకు 044-45928544 నెంబరులో సంప్రదించవచ్చు.